


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

సోమవారం | 8 సెప్టెంబరు 2025 | పేజీలు 8


# చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమం

## రాప్తాడులో మంత్రులు, ఎమ్మెల్యేల విస్తృత పర్యటన







**సూర్యప్రతినిధి, ఒంగోలు**

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని, ఏడాది పాలనలోనే ఇచ్చిన హామీలను అమలు చేసి చూపారని మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఆదివారం రాప్తాడు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కనివిని ఎరుగని రీతిలో ఏడాదిలోనే ఇచ్చిన హామీలు నా అమలు చేసి సంక్షేమ సారధిగా చరిత్రలో నిలిచారన్నారు. ఈనెల 10న జరగబోయే 'సూపర్ సిక్స్ – సూపర్ హిట్" బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్‌రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలతో కలిసి పర్యటించారు. పర్యటనలో భాగంగా పరిటాల రవీంద్ర స్వగ్రామం వెంకటాపురం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి, పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పరిటాల నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతమ్మ, యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ లు మంత్రులు, ఎమ్మెల్యేలకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. తొలుత ఎమ్మెల్యే పల్లె సింధూర అనంతపురం నివాసంలో అల్పాహారం స్వీకరించి, తరువాత వెంకటాపురంలో విస్తృతంగా పర్యటించారు.

## వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకల్లో ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆదివారం చెన్నైలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన నిర్వాహక కమిటీ వారి ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ మండల వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవనంలో ఉన్న లైబ్రరీ ఆధునికరణ, భవన మరమత్తుల నిమిత్తం మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ.5 లక్షల రూపాయలు సొంత నిధులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, కమిటీ చైర్మన్ కాకుటూరి అనిల్ కుమార్ రెడ్డి, కమిటీ కార్యదర్శి, కోశాధికారి ద్రావిడ దేశం వి.కృష్ణారావు, ప్రముఖ సినీ రచయిత భువనచంద్ర, డాక్టర్ సీఎంకె రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# చీరాలలో ర్యాప్ ముఠా అరెస్ట్

**ఏడుగుర్ని అరెస్టు చేసిన రూరల్ పోలీసులు**

**రూ.14 లక్షల నగదు, కారు, సెల్ ఫోన్లు స్వాధీనం**

**నిందితులందరూ కర్ణాటకకు చెందినవారే**

**ప్రకాశం జిల్లా దోర్నాలలో నిందితులు అరెస్టు**

**వివరాలు వెల్లడించిన చీరాల డిఎస్పీ మొయిన్**



**సూర్యప్రతినిధి, బాపట్ల**

చీరాల తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తామని ఓ నగల వ్యాపారిని నమ్మ బలికించి రాప్ వేసిన ఘటన చీరాల మండలం బోయినవారిపాలెం రైల్వే ట్రాక్ సమీపంలో శనివారం జరిగింది. అయితే బాధితుడి పిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో చీరాలలో రూరల్ పోలీసుల ఆపరేషన్‌లో అంతర రాష్ట్ర ర్యాప్ ముఠా పట్టుబడింది. ఈ కేసులో ఏడుగురు నిందితులను అదుపులోకి

మిగతా 6లో








సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# బాలికల జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు శిక్షణ



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం బాలయేసు ఇంగ్లీషు మీడియం హైస్కూలులో ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 4-10 తేదీల్లో శిక్షణ పొందుతున్నారని జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇ. శివశంకర్, సెక్రటరీ వై. శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ బి. జొన్ననాయక్‌లు తెలిపారు. ఆదివారం వారు శిక్షణ శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి 10వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఈ నెల 12వ తేదీ నుంచి అనంతపురం జిల్లా, రామాపురం మండలం, బత్తులపల్లిలో నిర్వహిస్తారన్నారు. శిక్షణలో వినుకొండకు చెందిన ఎ. సమీర, ఎం. లూధియా, ఓ. స్రవంతి, వి. దివ్య, యు. బసవరాణి, బి. దేవమణి, కె. కావ్య, నరసరావుపేటకు చెందిన బి. శరణ్య, నగరంకు చెందిన వి. హస్మిత, ఎన్. సమీర, స్టాండ్‌బైగా ఆర్. రత్నకీర్తన (వినుకొండ), వి. సుమ (చీకటివారిపాలెం)లు ఉన్నారన్నారు. ఆయా పాఠశాలల వ్యాయామోపాధ్యాయులు వైవి గోపయ్య, పి. ఆంజనేయులు, సిహెచ్. సూర్యప్రసాద్, యు. సాంబమూర్తి, ఆర్. సుబ్బారావులు శిక్షణ ఇస్తుండగా, పాఠశాలలో శిక్షణ ఇచ్చేందుకు సహకరించిన కరస్పాండెంట్ సిస్టర్ సూన, ప్రిన్సిపల్ సిస్టర్ సజీవ, సెక్రటరీ షేక్ మీరావలి, శిక్షణ శిబిరానికి ఆర్థిక వనరులు సమకూర్చిన సిహెచ్. శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీకాంత్, కాగితాల సుధీర్‌బాబులను వారు అభినందించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం గోరిగపూడి పంచాయతీ పరిధిలోని దాసరిపాలెం గ్రామానికి చెందిన చెగోడి మల్లేశ్వరి అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్నారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్లును వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ వో సి రూపం లో రూ. 3,50,000 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని చెగోడి మల్లేశ్వరి కుటుంబ సభ్యులకు ఎల్ వో సి రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు ఆదివారం అందించారు.



## బొలిశెట్టికి శ్రీనివాసరావు సత్కారం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని అద్దేపల్లి మండల పరిషత్ ప్రాథమిక హెచ్ ఇ పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ఉపాధ్యాయుడును ఘనంగా సత్కరించారు. గురువులను పూజించే కార్యక్రమములో భాగంగా ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావును ఉపాధ్యాయులు, విద్యా ర్థుల సమక్షములో ఘనంగా సన్మానించుట జరిగినది. ముఖ్య అతిథిగా వచ్చిన సామాజిక కార్యకర్త పసుపులేటి శివరామ ప్రసాదు మాట్లాడుతూ మాస్టారు చిన్నప్పటి నుండి కష్టపడి చదివి ఈస్థాయికి నలుగురుకి ఉపయోగ పడే విధంగా ఎదిగారని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వంగర విజయలక్ష్మి,స్కూల్ కమిటీ చైర్మన్ నీలా వ సుధారాని,వైస్ చైర్మన్ షేక్ అఫీజా,మరియు మెంబర్ శివరామ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మానవ సమైక్యత,ప్రపంచ శాంతి,విశ్వ కల్యాణం కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బాపట్ల ఖండ్ బొమ్మిశెట్టి బాలాజీ అన్నారు. కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆర్ ఎస్ ఎస్ సంఘం శతాబ్ది ఉత్సవాలలో బాగంగా ఆర్ ఎస్ ఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఆటలు,పాటలు,కర్రసాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కరిముల్లా, ముద్దుల వెంకటేశ్వర్లు,తునుగుంట్ల వెంకట సుబ్బారావు, పెనుమెత్స బాపిరాజు, నందీపాటి నాగల్లేశ్వరరావు, లలితబాబు, ఉటుకురి శ్రీనివాసరావు ,నాళం సురేష్ ,జిడుగు బాలకొటేశ్వరరావు ,భూమా వాసు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యోగా శిక్షకులకు ఇంటర్వ్యూ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం బుద్దాం ఆరోగ్య మందిరములో మహిళ యోగ శిక్షకురాలు నియామకానికి సోమవారం ఇంటర్వ్యూ జరుగుతుందని వైద్యశాల వైద్యాధికారిని డాక్టర్ రోషన్ అరా తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి కొనసాగే యోగా మహిళ శిక్షకురాలికి ఎంఎస్సీ యోగ, పిజి డిప్లమా యోగ ,డిప్లమా యోగాలలో, ఏదైనా ఒకటి, అర్హత ఆసక్తి గల అభ్యర్థులు వారి యొక్క సర్టిఫికెట్లతో బుద్ధాం యునాని ఆరోగ్య మందిరంలో 10.30 గంటలకు నిర్వహించే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

## సర్వేపల్లి అవార్డును అందుకున్న మురళీమోహన్




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని నమ్ముతూ,విద్యను కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం చేయకుండా,విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మకత,సామాజిక బాధ్యతా భావాల పెంపుకు అంకిత భావంతో కృషి చేసినందుకు డాక్టర్ గుర్రం మురళీమోహన్ కు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగముగా ప్రతిష్టాత్మకమైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు లభించింది. ఈ అవార్డును కేంద్ర ప్రభుత్వం యొక్క నీతి అయోగ్ చే గుర్తించబడిన మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె చక్రవర్తి హైదరాబాద్ లో కళాభారతి సిటీ కల్చర్ సెంటర్లో ఏ ఎస్ పి యలమంచిలి వెంకట రమణ,ప్రముఖ సినిమా నటుడు శ్రీనివాస్ చేతులు మీదగా అవార్డును మురళీమోహన్. అవార్డు కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను ఉత్తమ పౌరులగా తీర్చిదిద్దడం,విద్యా రంగంలో నూతన ఆవిష్కరణలు చేయడం,సామాజిక సేవా కార్యక్రమాలు వంటి విశేష కృషి కారణంగానే ఈ గౌరవం లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి,నరసింహ రావు,వెంకటరామయ్య, పవన్,తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కిశోరి బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని అన్నారు. కొల్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో సూపర్వైజర్ రజనీ ఆధ్వర్యంలో మిషన్ శక్తి సంకల్ప,భేటీ బచావో - బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కిశోర బాలి కలకు అవగాహన సదస్సులను నిర్వహించారు. సమావేశంలో రజిని మాట్లాడుతూ సమాజంలో బాలికల పట్ల అసమానతులను విడనాడా లన్నారు. చిన్నతనం నుండే బాలురు మరియు బాలికలలో సమాన భావాన్ని పెంపొందించా లన్నారు. బాలికల రుతుక్రమ సమయంలో పరిశుభ్రతను పాటించాలన్నారు. బాల్య వివాహాలు నిర్మూలించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలకు యుక్త వయస్సు రాకుండా వివాహాలు జరిపితే పలు అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా కిశోర బాలికలకు అందిస్తున్న ఐరన్ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 12వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నూ మిషన్ శక్తి,బేటి బచావో- బేటి పడావో కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వనజ,అపర్ణ, మాధవి, సత్యవతి,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,కిశోరి బాలికలు పాల్గొన్నారు.

## 90 మందికి బిపి, షుగర్ ఉచిత వైద్య పరీక్షలు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆకు కూరలు కూరగాయలు తీసుకొంటు కొద్దిపాటి వ్యాయామం చేయడం ద్వారా బిపి షుగర్ అదుపులో ఉంటుందని ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహన్ రావు అన్నారు కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో పేరలి నరసయ్య,తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, ప్రముఖ వ్యాపార, అధ్యాత్మికవేత్త మంతెన సత్యనారాయణరాజు సహకారంతో బిపి షుగర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ ర రామ్మోహన్ రావు పాల్గొని 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నెలకు సరిపడా మందులను అందజేశారు. శిబిరంకు వచ్చిన వారందరికీ అన్న ప్రసాదంను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, కోశాధికారి పెనుమెత్స బాపిరాజు,అరె వెంకటేశ్వర్లు,సనకా శ్రీనివాసరావు, బుర్ల బుల్లియ్య, తవ్వా స్వామి, పార్వతి ,లలితమ్మ ,తునుగుంట్ల సుబ్బారావు, లలితబాబు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రగ్రహణంతో వల్లూరమ్మ గుడి మూసివేత

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వల్లూరమ్మ దేవస్థానం ఆదివారం చంద్ర గ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 2 గంటలకు దేవాలయం తలుపులు మూసి వేయటం జరిగినది. ఈ నెల 8వ తేది సోమవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం యధా ప్రకారం అమ్మవారి దర్శనం ఉంటుందని భక్తులు గమనించగలరని శ్రీ అమ్మవారి సేవలో కార్యనిర్వహణ అధికారి బి. రమేష్ తెలిపారు.



## బొల్లాకు ఆకుపాటి శుభాకాంక్షలు

పామూరు, మేజర్‌న్యూస్: నూతనంగా టిడిపి పామూరు మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బొల్లా నరసింహారావును పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యుడు ఆకుపాటి వెంకటేష్ ఘనంగా సన్మానించి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ డైరీ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిన్ని శ్రీనివాసరావుకు అభినందనలు

అద్దంకి మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమితులైన చిన్ని శ్రీనివాసరావు ను పట్టణంలోని పలువురు ప్రముఖులు కలిసి అభినందనలు తెలిపారు. అద్దంకి పట్టణంలోని ముస్లిం సోదరులు మౌలాలి, రహీం, కాసిం అంజయ్య, షేక్ సైదా వలి, సలీం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణములోని పొట్టి శ్రీరాములు రోడ్ లో వెంకట అనూష క్లాత్ ఎంపోరియం ప్రొప్రైటర్ అరవపల్లి మల్లికార్జున రావు, మరికొందరు ఆర్యవైశ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# రాజకీయ జోక్యంతో అట్రాసిటి చట్టం నిర్వీర్యం




- ఎస్సీ ఎస్టీలపై కౌంటర్ కేసులతో బెదిరింపులు
- కెవిపిఎస్ అట్రాసిటీ బాధితులు
- న్యాయవాదుల ముఖాముఖిలో వక్తలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మితిమీరిన రాజకీయ జోక్యంతో ఎస్సీ ఎస్టి అట్రాసిటీ చట్టం అబాసుపాలవుతున్నట్లు, బాధితులపై కౌంటర్ కేసులు బనా యించి బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు.కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఎల్‌బిజి భవన్‌లో ఎస్సీ ఎస్టి అట్రాసిటీ బాధితులతో న్యాయవాదుల ముఖాముఖీ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయవాది అట్లూరి రాఘవులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. రఘురామ్, తిరుపాలు ఏర్పాటు చేసిన కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. బాధితులు అట్రాసిటీ కేసుల పట్ల అవగాహన పెంచు కోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టి కేసులకు నిర్దేశించిన కోర్టుల్లో సాధారణ కేసులుకూడా విచారణ చేపట్టడం వల్ల అట్రాసిటీ కేసుల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాధితులు ప్రభుత్వ లాయర్ తో పాటు జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి నచ్చిన ప్రైవేట్ లాయర్‌ను నియమించుకునే వెసులుబాటు ఉన్నట్లు వివరించారు. కేవీపీఎస్ ఇటువంటి కార్యక్రమం చేపట్టడం పట్ల నిర్వాహకులను న్యాయవాదులు అభినందించారు. హై కోర్టు న్యాయవాది షేక్ కరీముల్లా, న్యాయవాది అడ్డగబొట్టు సుధాకర్, ఏడుకొండలు, ఎండి యాసిన్, డి. హరిబాబు, సుధీర్, వి. గ్రేస్ కుమారి, బడుగు రూపేష్‌లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కెవిపిఎస్ అధ్యక్షులు రఘురామయ్య జిల్లా ఉపాధ్యక్షులు నాగయ్య ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు వి. మోజేష్ టి. రామారావు కత్తియోబు నెల్లూరు ప్రకాశం బాపట్ల తిరుపతి జిల్లాలకు చెందిన అట్రాసిటీ బాధితులు కెవిపిఎస్ కార్యకర్తలు యువ లాయర్ డి. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాలతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక విశ్వనాథపురం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1976-78 సంవత్సరంలో ఇంటర్మీ డియట్ చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరిగింది. 49 సంవత్సరాల అనంతరం కలుసుకున్న నేస్తాలు ఒకరిని ఒకరు చూసుకుని పులకరించిపోయారు. అనంతరం ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అలనాటి తీపి జ్ఞాపకాలను జ్ఞప్తికి తెచ్చుకొని సరదాగా సాయంత్రం వరకు గడిపారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే.వాసు, పూర్వ విద్యార్థులు మారుతీ రావు, ప్రసాద్, ఉడుముల వరలక్ష్మమ్మ, రామ్మూర్తి, కాటూరి శ్రీరాములు, కందుల వెంకటరెడ్డి, ఓబులశెట్టి నాగేశ్వరరావు, షేక్ మహబూబ్ బాషా, ఎస్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రైవేట్ ఉపాధ్యాయులను సన్మానించిన అపుస్మా



పొదిలి, మేజర్‌న్యూస్: అపుస్మా ప్రతిఏటా అందించే ప్రైవేట్ టీచర్స్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు పట్టణానికి చెందిన శ్రీ రాఘవేంద్ర హైస్కూల్ నుంచి జక్కం రేణుక రెడ్డి, బూచి రమాదేవి, కిన్నలూరి భవాని ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో వారికి జిల్లా విద్యా శాఖ అధికారి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా వెనుకబడిన ప్రాంత, పేద విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ప్రైవేట్ రంగంలో ఉన్న టీచర్స్ కుడా గుర్తించి సన్మానించడం ఎంతో గొప్ప ఆలోచన అని పెద్దలు కొనియాడారు. జిల్లావిద్యాశాఖధికారి, డిప్యూటీ విద్యా శాఖధికారులు, ప్రైవేట్ స్కూల్స్ హెడ్‌మాస్టర్లు,యాజమాన్యాలు పాల్గొన్నారు.



## సెయింట్ ఆన్స్ విద్యార్థికి టిసిఎస్‌లో కొలువు

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల, యం.బి.ఎ విద్యార్థి టి.సి.ఎస్ కంపెనీలో ట్రైని మేనేజర్‌గా ఉద్యోగాన్ని సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తంగా ఒక ప్రక టనలో తెలియజేశారు. ఇటీవల టిసిఎస్ కంపెనీ వారు నిర్వహించిన ఉద్యోగ నియామకాలలో ఎంబిఎ విభాగ విద్యార్థి ఎస్.బాల చందర్ ట్రైని మేనేజర్‌గా ఉద్యోగాన్ని సాధించినట్లు యం.బి.ఎ విభాగాధిపతి ఆర్.ఇమ్మాను యేల్ తెలిపారు. టి.సి.ఎస్ కంపెనీలో ఎంపికైన విద్యార్థి ఎస్.బాల చందర్‌కు సంవత్సరానికి రూ. 5.80 లక్షల వేతనం ఇతర అలవెన్సులను అందజేస్తారని కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి ఎస్.పూర్ణ చంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.బాల చందర్‌కు కళాశాల అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## చిన్నారి వేదాన్స్ జన్మదిన వేడుకల్లో అన్నదానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు కుమారుడు సిఎస్ పురం పంచాయతీ వార్డు మెంబర్ యువనేత మన్నేపల్లి కార్తీక్ కుమార్తె చిరంజీవి వేదాన్స్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం మండలకేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని ఎస్టీ కాలనీ నందు సుమారు 500 మందికి భోజనవితరణ కార్యక్ర మం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాలనీలో వేదాన్స్ జన్మదిన కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మన్నేపల్లి కార్తీక్ నాయుడు మాట్లాడుతూ ప్రజాసేవ సమాజ సేవలు లక్ష్యంగా ప్రజల దీవెనలు ఆశీస్సులతో తనవంతు సహకారం అందిస్తానని అదేవిధంగా మాకుమార్తె వేదాన్స్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## బొబ్బూరిని సత్కరించిన మన్నేపల్లి సురేష్




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడుగా బొబ్బూరిరమేష్ అదేవిధంగా పట్టణ అధ్యక్షుడుగా భాధ్యతలు భాధ్యతలు చేపట్టిన ఆదివారం మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి సురేష్ అధ్వర్యంలో పలువురు బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రిలను ఘనంగా సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ నాయకత్వంలో మండలంలో నాయకులను కార్యకర్తలను సమన్వ యం చేసుకుని టిడిపిని మరింత అభివృద్ధి చేసి నాయకులకు కార్యకర్తల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, బత్తుల వెంక టాద్రి, మన్నేపల్లి సురేష్, టి.వెంకటేశ్వర్లు, బోయిన మహేంద్ర, మహబూబ్‌బాషా, బి.వెంకట రామయ్య, బోయిన రాయుడు పాల్గొన్నారు.

## బొల్లా నరసింహారావును సన్మానించిన దయండే శివశంకర్




పామూరు, మేజర్ న్యూస్: టిడిపి పామూరు మండల నూతన అధ్యక్షు డిగా ఎన్నికైన బొల్లా నరసింహారావు ను దూబగుంట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు దయండే శివశంకర్ నరసింహారా వుకు మెడలో పూలదండ వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆదివారం పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ డైయిరీ ఆవరణంలోని బొల్లా క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పోతురాజు వెంకట్రావు, జాజుల నాగేశ్వరరావు, మల్లికార్జున, సర్వారెడ్డి, క్రిష్టారెడ్డి, రమణయ్య, వెంకట నారాయణ, రామారావు, దానమయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడిగా ధూళిపాళ్ల హనుమంతరావు



బల్లికురవ, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ బల్లికురవ మండల నూతన అధ్యక్షుడుగా ధూళిపాళ్ల హను మంతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకుల విస్తృత సమావేశంలో హనుమంత రావు బల్లికురవ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటివరకు బల్లికురవ మండల తెలుగు యువత అధ్యక్షునిగా ఆయన పని చేశారు. నూతన టీడీపీ అధ్యక్షుడు హనుమంతరావుకు పలువురు నాయకులు అభినందించారు.



## ఈశ్వరి మహాదేవి మందిరం పునర్నిర్మాణానికి విరాళాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారి మఠంలోని శ్రీ ఈశ్వరి మహాదేవి మందిర పునర్నిర్మాణం చీమకుర్తి మండలం నుంచి సేకరించిన విరాళాలు రూ. 1,55,431లు బ్రహ్మంగారి మఠం వెళ్లి ఆదివారం పీఠాధిపతులు శ్రీ వీర కుమార స్వామి వారికి అందజేశారు. ఈ కార్యక్రమానికి విరాళాలు సేకరించి అందించిన వారిలో గోను గుంట సురేష్ బాబు, గోనుగుంట చంద్రశేఖర్, సానల మల్లికార్జున, చెల్లూరి దుర్గాప్రసాద్, కందుకూరు సుధాకర్, యద్దనపూడి వీరబ్రహ్మ చారి, నూతలపాటి వేదాంతి, నూతలపాటి సుబ్రహ్మణ్యం ఉన్నారు.

### పోయినవి

మా క్లయింట్ చేబ్రోలు మండలం, చేకూరు గ్రామానికి చెందిన దోసపాటి నరసింహా రావు తండ్రి నాగమల్లేశ్వర రావుకు సంబంధించిన దస్తావేజు (3578/2018), ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం బ్యాంకు పని నిమిత్తం చేబ్రోలు వెళ్లే క్రమంలో నా క్లయింట్‌కు సంబం ధించిన దస్తావేజు తదితరములు పోయినవి. ఇవి దొరికిన వారు 93906 10291, 77806 58437 నెంబర్లకు ఫోన్ చేసి సహకరించగలరు.

ఇట్లు,
పేరు శ్రీనివాసరావు,
అడ్వకేట్, నోటరీ.

## ఘనంగా పోలేరమ్మ తల్లి పొంగళ్ళు



పామూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని డివి పాలెంలో వెలసి ఉన్న పోలేరమ్మ తల్లి దేవ స్థానంలో అమ్మవారికి ఆది వారం భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో పోలేరమ్మ, అంకలమ్మ తల్లి దేవస్థానం భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com





## వినాయక ఉత్సవాల్లో ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొట్లబజారు శ్రీ లక్ష్మీ నాని యూత్ ఆధ్వర్యంలో 16వ గణేష్ నవరాత్రి వార్షికోత్సలో భాగంగా నిర్వహించిన నిమజ్జన వేడుకల్లో చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య పాల్గొన్నారు. సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే వేడుకలను తిలకించారు. మేళ తాళాలు కనక తప్పెట్లు, కేరళ డప్పు వాయిద్యాలు నిత్య ప్రదర్శనలతో వేడుక వైభవంగా జరిగింది. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీద లక్కీ డ్రా ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు గజవల్లి శ్రీనివాసరావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## కొత్తపేట గణపతి పూజల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య



వేటపాలెం, మేజర్ న్యూస్: మండలం లోని కొత్తపేట, శ్రీనివాసపురం గణపతి నవరాత్రులు 37వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ధర్మపత్ని బాలకొండమ్మ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ గణపతి కరుణా కటాక్షాలతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా, జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల జనసేన తెలుగుదేశం, బిజెపి నియోజకవర్గ నాయకులు, ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ

దర్శి, మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేషలంకరణ చేశారు. నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో అలంకరింపజేశారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింపజేశారు. దర్శికి చెందిన అమ్మవారు భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం దేవాలయాన్ని పూలమాలతో అలంకరింప చేస్తుంటాడు. హరీష్ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీటి ఎద్దడి లేకుండా సుమారు 75 వేల రూపాయల వ్యయంతో వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో గురుపూజోత్సవ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి-2 పోలా నాగభూషణ్ రెడ్డి అధ్యక్షతన, మండల విద్యాశాఖ అధికారి-1 అశ్వినీ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి హాజరయ్యారు. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలల్లో పని చేయుచున్న 25 మంది మండల ఉత్తమ ఉపాధ్యాయులను, జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఎంపికైన సిద్దేశ్వర శర్మను, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా గత సంవత్సరం ఎంపికైన డాక్టర్ మొర్రి పిచ్చయ్యను మెమొంటోతో, ప్రశంసా పత్రంతో, దుశ్శాలువతో, పూలమాలతో ఘన సన్మానం చేశారు. శాసనసభ్యులు అశోక రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా చేసే బాధ్యత ఉపాధ్యాయులు మీద ఉందని, విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలను, సామాజిక స్పృహను కలిగించే విధంగా విద్యాబోధన చేయాలని తెలిపారు. గురు- శిష్యుల సంబంధం పవిత్రమైందని, సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఉన్నతమైందని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి మెమొంటోలను, ప్రశంసా పత్రాలను, దుశ్శాలువలను పూలమాలను సమకూర్చడం జరిగినది. అనేక సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థుల చేత నిర్వహించారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు పెట్టి దాతల సహకారంతో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలయ్య, కంబం మార్కెట్ యార్డ్ చైర్మన్ భూపాల్ రెడ్డి, గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ రమణ, బిజెపి నాయకులు రమేష్, గిద్దలూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు బాలీశ్వరయ్య, మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయ యూనియన్ నాయకులు పిచ్చయ్య, నారాయణ, కబీర్, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేశారు.

# గొట్టిపాటి లక్ష్మి దంపతులకు పోలవరం రైతుల కృతజ్ఞతలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి, టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్‌కు పోలవరం రైతులు కృతజ్ఞతలు తెలిపారు. నాబార్డ్ నిధులతో అప్పటి మార్టూరు ఎమ్మెల్యే గొట్టిపాటి నరసయ్య చిలకలేరు వాగుపై 1996లో ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేశారు. గత కొంతకాలం ఎత్తిపోతల పథకము ద్వారా రైతులు పంటలు బాగా పండించుకునేవారు. గత వైసిపి ప్రభుత్వం కాలంలో గొట్టిపాటి హనుమంతరావు ఎత్తిపోతల పథకం మోటర్లు మరమ్మతులకు గురి అయ్యాయి. దీనికి తోడు విద్యుత్ ట్రాన్స్ఫారం దొంగలు పగులు కొట్టి అందులోని విలువైన కాపర్ తీగను ఎత్తుకెళ్లిపోయారు. ఈ విషయంను విద్యుత్ శాఖ అధికారులకు స్థానిక పోలీసులకు రైతులు అప్పట్లో తెలియజేశారు. కానీ ఫలితం లేకుండా పోయింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గొట్టిపాటి హనుమంతరావు ఎత్తిపోతల పథకం ఆయకట్టు పరిధిలోని రైతులు సమస్యను డాక్టర్ లక్ష్మీ డాక్టర్ లలిత్ సాగర్ దంపతుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన డాక్టర్ లక్ష్మీ దంపతులు తమ సొంత నిధులతో ఎత్తిపోతల పథకం మరమ్మతులు చేస్తామని ట్రాన్స్ఫారం ఏర్పాటు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఇప్పటికే ఎత్తిపోతల పథకం చుట్టూ గల చెల్ల చెట్లను తొలగించి విద్యుత్ ట్రాన్స్ఫారంను ఏర్పాటు చేశారు. రిపేర్లకు గురైన మోటార్లకు మరమ్మతులు చేయించారు. గొట్టిపాటి హనుమంతరావు ఎత్తిపోతల పథకం ఆయకట్టు పరిధిలోని రైతులు డాక్టర్ లక్ష్మీ దంపతులను మర్యాదపూర్వకంగా నరసరావుపేటలో కలిశారు. సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి ఎత్తిపోతల పథకమునకు మరమ్మతులు చేయించి ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయించారని డాక్టర్ లక్ష్మీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కలసి రైతులు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం సాగరను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం





రేపల్లె, మేజర్‌న్యూస్: కార్పొరేట్ వైద్యశాలలు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అను మై బేబీ హాస్పిటల్ విజయవాడ ఐ.ఎం.ఎ, ఏ.ఎస్.పి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శివప్రసాద్ ప్రారంభించి మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం ఉచితంగా పేదలకు అందించడం ఎంతో గర్వించదగిన విషయమని తద్వారా పేదలకు కావలసిన వైద్యం అందుతుందన్నారు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి వైద్య బీమా కింద 25 లక్షలు రూపాయలు హెచ్చించి మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. నియోజకవర్గంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రతి ఒక్కరికి కార్పొరేట్ వైద్యం అందించాలనే దృక్పథంతో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేపిస్తున్నారని అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం కూడా అధిక మొత్తంలో అందిస్తున్నారని తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో పేషెంట్లు దాదాపు 400 మంది కి చికిత్స సేవలు అందించబడ్డాయన్నారు. రోగులకు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా చికిత్స సేవలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. అందరికీ వైద్యం అందాలనే లక్ష్యంతో తీర ప్రాంత ప్రజలకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించామన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అలా చూపడంతోనే భవిష్యత్తులో ఆరోగ్యం జీవించగలమన్నారు. ఈ వైద్య శిబిరం నందు మహిళలకు పి సి ఓ డి సమస్యలు, గర్భిణి స్త్రీలకు, చిన్న పిల్లలకు గుండె, కిడ్నీ, ఎముకలు, కీళ్లు షుగర్'కు సంబంధించిన వైద్యులు పాల్గొని తగు వైద్యం అందించి రోగులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ వైద్య శిబిరం నందు బిపి షుగర్ కి సంబంధించిన ఆర్ బి ఎస్ పరీక్ష గుండె రక్తనాళాల సంబంధించిన ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించామని డాక్టర్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో గుండె జబ్బుల వైద్యాధికారిని డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ శ్వేత, గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక, డాక్టర్ దీప్తి, ప్రముఖ పిల్లల వైద్య నపుణులు డాక్టర్ వసంత వీరరాఘవయ్య, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వైద్య బృందం వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి ప్రత్యే కంగా అలంకరించిన పీఠంనందు దేవస్థానం అర్చ కులు యం.ప్రసాదుశర్మ ఆధ్వర్యంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ సమక్షంలో పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సి.ఎస్.పురం పట్టణానికి చెందిన మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు కుమార్తె చిరంజీవి వేదాన్సీ పుట్టినరోజు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించగా చిరంజీవి వేదాన్సీని అర్చకులు ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## దర్భలతో ఆలయ ద్వారాలు మూసివేత



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: చంద్రగ్రహణం సందర్భాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని దేవాలయాలను దర్భలతో తలుపులను మూసివేశారు. స్థానిక రుద్ర భూమిలో వెలసి ఉన్న శ్రీ గుండీ పార్వతి అమ్మవారి దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేయ శర్మ మాట్లాడుతూ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం గరిక మరియు దర్భాలను పరచి గుడి ద్వారాలను దర్భలతో కప్పి ఉంచినట్లు ఆయన తెలిపారు. గ్రహణం అనంతరం ఉదయం దేవాలయం అని శుభ్రపరిచి ఆలయ తలుపులు తెరవనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# టిడిపి అధ్యక్షులు బొబ్బూరి, బత్తులకు అభినందనలు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, పట్టణ అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రిలను ఆదివారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండల టిడిపి మాజీ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సీనియర్ నాయకులు యన్.సి.మాల కొండయ్య సమక్షంలో పలువురు నాయకులు శాలువాలతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ నాయకులు కార్య కర్తల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు టిడిపి అభిమా నుల సలహాలు సూచనలు తీసుకుని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో మండ లంలో టిడిపిని మరింత బలోపేతం చేయడానికి కృషిచేస్తా నని మండల టిడిపి శ్రేణులు ప్రతిఒక్కరు సహ కరించి టిడిపి అభివృద్ధిలో భాగస్వాములై రానున్న స్థానిక ఎన్నికల్లో విజయఢంకా మోగించాలని సమస్యలు ఏవైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని పరిష్కరిస్తామని బొబ్బూరి రమేష్, వెంకటాద్రి అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య, యన్.సి.మాల కొండయ్య, బత్తుల వెంకటాద్రి, దాసరి మల్లికార్జున, అమడ సాని బాలకేశవరెడ్డి, దొర తిరపతయ్య, కోనంగి వెంకటకొండయ్య, రేనాటి వెంకటేశ్వర్లు, బందారు వెంకటరామయ్య, బత్తుల తిరపతయ్య, మహబూబ్ బాషా, బి.రవి, జివియస్ పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బాలవిహార్ శిక్షణ తరగతుల్లో చిన్నారుల ప్రతిభ

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గో క్షేత్ర భవనంలో ఆదివారం నిర్వహించిన శ్రీగిరిబి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో చిన్నారులు రామాయణ కథలను పాత్రల పేర్లను అలవోకగా తెలియ చెబుతూ గోవింద నామాలను పఠిస్తూ రామాయణం బొమ్మల పుస్తకంలోని పాత్రలకు రంగులు అద్దుతూ తమలోని సృజనాత్మక ప్రతిభను బాహ్య ప్రపంచానికి చాటి చెబుతూ అందరిని ఆశ్చర్యచకితులను చేస్తున్నారు. చిన్మయ మిషన్ నిర్వాహకులు పవిత్ర చైతన్యతో పాటు పలువురు ప్రబోధకులు ఎంతో శ్రద్ధతో చిన్నారులకు పురాణ పాత్రలను భగవద్గీత శ్లోకాలు పరిచయం చేస్తూ వారిని నవతరం ఆధ్యాత్మిక వారధులుగా తీర్చి దిద్దుతున్నారు. ప్రతి ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవనం రెండవ అంతస్తులో ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు జరిగే శిక్షణ తరగతులలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ధర్మకర్తల మండలి నిర్వాహకులు కోరారు.



## మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే అభివృద్ధి చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ప్రజాతంత్ర యువ జన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని ఎల్‌బిజి భవన్‌లో డివైఎఫ్ఐ కార్యకర్తలకు క్లాసులు నిర్వహించటం జరిగింది. ఈ క్లాసులు డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు వంశీధర్ అధ్యక్షతన ఈ క్లాసులు నిర్వహించటం జరిగింది. ఈ క్లాసులలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు, అయితే ఇప్పుడు ప్రయాణిస్తున్న జనాభాకు ఇప్పుడు ఉన్న బస్సులు సరిపోక ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి బస్సుల సంఖ్యను పెంచాలి, ఆన్‌కాల్ డ్రైవర్లు కాకుండా పర్మినెంట్ డ్రైవర్లు కండక్టర్లు, టెక్నికల్ నాన్ టెక్నికల్ పోస్టులు నియామకాలు వెంటనే చేపట్టాలని డివైఎ ఫ్ఐ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతి యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. యూనివర్సిటీకి ప్రత్యేక నిధులు కేటాయించి యూనివర్సిటీనీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు టి.నవీన్, శ్రీను, రాము, కె.వంశీ, సురేష్ పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి అధ్యక్షు తన దర్శి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ నెల 17వ తేది విశ్వకర్మ జయంతి. రాష్ట్ర పండగ గుర్తించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ప్రభుత్వ ఆఫీసుల్లో నిర్వహించాలని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమను నియమించారు. కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి. ప్రతి మండలంలో 50 మంది విశ్వబ్రాహ్మణ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నియమించు నామినేట్ పదవుల్లో విశ్వబ్రా హ్మణులకు సముచిత కల్పించాలి. ఈనెల 21వ తేదీన పెదార కట్లలో గల. రాజేంద్ర గిరి కొండమీద ఉన్న కృష్ణవేణి మాతాజీ పీఠం వద్ద విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మకి. వివిధ శాఖలో రాష్ట్ర ప్రభుత్వము నుండి ఉత్తమ అవార్డు అందుకున్న విశ్వబ్రాహ్మణులకు సన్మాన కార్యక్రమం జరుగునని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు దొడ్డేటిపల్లి రామేశ్వరాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డుజు విశ్వనాథ చారి, జిల్లా కార్యదర్శి నిమ్మకూరు మాల్యాద్రి, జిల్లా మహిళా సంఘ గౌరవాధ్యక్షులు కోసూరు విజయలక్ష్మి రిటైర్డ్ తెలుగు లెక్చరర్, జిల్లా యువజన సంఘ ప్రధాన కార్యదర్శి కమ్మరి రాజు ఆచారి, జిల్లా మహిళా సంఘ ప్రధాన కార్యదర్శి పి.సుజాత, జిల్లా మెంబర్ ఏలూరి వీరబ్రహ్మచారి, స్థానిక సంఘ నాయ కులు తెనాలి నాగేశ్వరరావు. దేవస్థాన పురోహి తులు వడ్డేంగుంట సుబ్బారావు లక్ష్మి పాల్గొన్నారు.

## పోషకాహారమే మన ఆరోగ్యానికి పునాది




కనిగిరి, మేజర్‌న్యూస్: పోషకాహారమే మన ఆరోగ్యానికి పునాదని ఆరోగ్యకరమైన జీవితం కోసం సరైన ఆహారం తీసుకోవాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. జాతీయ పౌష్టికాహార వారోత్సవాలు సందర్భంగా ఆదివారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో బంగారు బాల్యం కమిటి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసతిగృహ సంక్షేమ అధికారి చంద్ర కుమారి అధ్యక్షతన బాలికలకు పౌష్టికా హారం పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పిల్లలు ఎదుగుదల బాగుంటే వారి భవిష్యత్ బంగారంగా ఉంటుందని అన్నారు. పిల్లల శరీరం మెదడు పనితీరు బాగుండి చదువుల్లోనూ ఆటపాటల్లోనూ ధీటుగా నిలవడానికి పోషకాహారం ఎంతో మేలు చేస్తుందని పోషకాహారం పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, విజేత కాలేజీ డైరెక్టర్ అరుణోధర్, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ బొట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులోకి యూరియా



రేపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని రైతు సోదరులందరికీ ఒక ముఖ్య విజ్ఞప్తి యూరియా గురించి రైతులకు ఒక సమాచారం మన మండలానికి అన్ని రైతు సేవ కేంద్రాలకు పిఎసిఎస్ లకు జి డి సి ఎం ఎస్‌లకు కూడా ఎరువులు వస్తున్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు తెలిపారు మండల పరిధిలోని విశ్వేశ్వరం వడ్డీ వారి పాలెం పంచాయతీలలో రైతులకు యూరియాను అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మహేష్ మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందకుండా మీ గ్రామాల్లో మీకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను తీసుకోవాలని ఎరువుల కొరత లేకుండా ప్రతి ఒక్కరికి అందిస్తామని ఈరోజు నుంచి ప్రతి రోజు కూడా అన్ని గ్రామాలకి వస్తాయని తెలియజేశారు. రైతులు వరి పంటపై వేసే మూడు దశల్లో ఏదో ఒక డోస్ లేక రెండో డేస్ లో గాని మూడో డోస్లో గాని ఒక డోస్ కి నానో యూరియాని వాడాలని నానో యూరియా కూడా ఒక యూరియా కట్టతో సమానమని నానో యూరియా వాడడం వల్ల అదే విధమైన ఫలితం ఉంటుందని రైతులు గమనించాలని కోరారు. దయ చేసి ఎవరూ ఆందోళనలు చెందకుండా మీ గ్రామాలకి వచ్చిన యూరియాని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ రెవెన్యూ పోలీసులు పాల్గొన్నారు.



## ఫిరోజ్‌ను అభినందించిన బీసీ సంక్షేమ సంఘం


కనిగిరి, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ ఫిరోజ్‌ను కనిగిరి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, సీనియర్ నాయకులు దేవరాజు గట్టు శివ కాశయ్య, గౌరవ అధ్యక్షులు బొప్పరాజు సుబ్బరావు, దోసపాటి బ్రహ్మ గౌడ్, కండ్లకుంట గురు ప్రసాద్, పాతూరు నాగ, నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు నల్లబోతుల దొరసాని,బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శులు షేక్ ఫాతిమా, వీర దుర్గ, వీరలక్ష్మి, గుజ్జుల నారాయణమ్మ, అనుమాటి సుబ్బలక్ష్మి తదితరులు ఉన్నారు.

## అన్నదాత సమస్యల పరిష్కారమే మా లక్ష్యం



పామూరు, మేజర్‌న్యూస్: రైతులకు బాసటగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నదాత సమస్యల పరిష్కారమే మా లక్ష్యం అని పామూరు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు రైతుల కోసం వినతిపత్రాల సమర్పణ కార్యక్రమానికి సంబంధించిన పోరు బాట పోస్టర్ ఆవిష్కరణ జరగనుందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ సూచనలతో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 9న రెవెన్యూ ఆర్డీవోకు రైతు సమస్యలపై వినతిపత్రాలు అందించడం జరుగుతుందన్నారు. రైతు కష్టాలను వెలుగులోకి తేవడమే కాకుండా వాటి పరిష్కారం కోసం పోరాటం చేస్తాం అని హుస్సేన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణకు మండలంలోని వైఎస్సార్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ, మండల, జిల్లా కమిటీ, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరై రైతు పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.





## చంద్రగ్రహణం ఆలయం తలుపులు మూసివేత

అద్దంకి మేజర్‌న్యూస్: రాహుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా అన్నీ దేవాలయాలను మధ్యాహ్నం 12.30గంలకు మూసివేశారు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి ఆలయాలతో పాటు పట్టణంలోని ధన్వంతరి దత్తపాదుకాక్షేత్రం. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం, భద్రకాళీ సమేత కమఠేశ్వరాలయం తదితర దేవాలయాల తలుపులు వేశారు. రాత్రి 8.58 నుంచి వేకువ జాము 1:20 వరకు చంద్రగ్రహణం ప్రభావం ఉంటున్నందున అన్ని దేవాలయాలు సోమవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం యదావిధిగా స్వామి వారి పూజలు జరుగుతాయని వేదపండితులు వంగల హరి శంకరావధాని తెలిపారు.

## తప్పిపోయిన తల్లి, కుమారుడిని బంధువులు అప్పగించిన పోలీసులు



ముండ్లమూరు, మేజర్ న్యూస్: తప్పిపోయిన తల్లి ఆమె కుమారుడును పోలీసులు సురక్షితంగా బంధువులు వద్దకు చేర్చారు. మండలం శంకరాపురం గ్రామానికి చెందిన కాకర్ల అంజమ్మ అను ఆమె 2024 సంవత్సరంలో తన కుమార్తె అయినటువంటి వేమూరి తిరుమల, ఆమె మనవడైన నాగూర్ వలి అను ఇద్దరూ కనిపించడం లేదని ముండ్లమూరు పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ ఇవ్వగా దానిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా మిస్సింగ్ అయినా వారి ఇద్దరిని కనుగొని ఫిర్యాది రాలైనటువంటి కాకర్ల అంజమ్మకు అప్పగించడమైనదని ఎస్సై కమలాకర్ తెలిపారు.

## అమరావతిలో పోరాటయోధుడికి సముచిత స్థానం గొప్ప విషయం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం, స్మృతివనం, మ్యూజియంనకు 6.8 ఎకరాలు భూమిని కేటాయించిన సందర్భంగా బాపట్ల పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో శ్రీపొట్టి శ్రీరాములు చిత్రపటానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని పాలాభిషేకం చేశారు. తెలుగు వారి భాషా ప్రయుక్త రాష్టం ఆమరణ నిరాహారదీక్ష చేసిన శ్రీరాముల స్మరించుకొని ఈ నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మందపాటీ ఆంద్రెయ, బీజేపి నాయకులు బంగారు బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు బూర్లె రామ్ సుబ్బారావు, ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు కొత్తమాసు సత్యనారాయణ, ఆర్య వైశ్యులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోరాటాలను నడిపిన మహెూన్నత వ్యక్తి ఏచూరి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విద్యార్థి దశ నుండే పోరాటాలను నడిపి మార్క్సిజాన్ని ముందుకు తీసుకెళ్ళిన మహెూన్నత వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సీపీఎం జిల్లా నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం దిగ్గజం కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం సంతనూతలపాడు సుందరయ్య భవన్‌లో ఆదివారం జరిగింది. ముందుగా ఏచూరి చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి కోదాటి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు, నాయకులు షేక్ మస్తాన్, ఎన్‌వి నరసింహం, అన్నవరపు శేషారావు, షేక్ నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని సన్మానించిన గ్రామస్తులు



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామంలో గల వడ్డెర కాలనీలోని పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న దేవ వరపు రామకృష్ణారావు ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా బదిలీ కావడంతో గ్రామస్తులు ఆదివారం ఆయనను ఘనంగా సత్కరించారు సుమారు 8 సంవత్సరాలు తమ గ్రామంలో పాఠశాలలో ఉపాధ్యాయునిగా సేవలు అందించి విద్యార్థులను పాఠశాలకు రప్పించడంలో ప్రధాన భూమిక పోషించారని బాధ్యతగా పనిచేశారని ఆయన సేవలను పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంఈఓలు వి కోటేశ్వరరావు దినేష్ కుమార్ పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతులకు యూరియా సరఫరా చేయడంలో వైఫల్యం : బి.ఆర్ గౌస్

ఒంగోలు, మేజర్‌న్యూస్:రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులను దిక్కుతోచని స్థితిలో కూటమి ప్రభుత్వం నెట్టివేసిందని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా సరఫరాలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఇలాంటి దౌర్భాగ పరిస్థితి రాష్ట్రంలోని రైతులకు ఎన్నడూ లేదని, రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏర్పడిన యూరియా కొరతకు కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. వరి నాట్లు సమీపిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ అధికారులు యూరియా పంపిణీలో ముందస్తు చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో రైతుల యూరియా కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని, తెల్లవారు జాము నుంచే ఎరువుల కేంద్రాల దగ్గర కిలోమీటర్ క్యూలు ఉంటున్నాయని, ఒక్క బస్తా యూరియా కోసం రోజుల తరబడి ఎదురుచూపులు చూడవలసి వస్తుందని, ఎన్నికల ముందు రైతు పక్షపాతులుగా ప్రకటించుకున్న కూటమి ప్రభుత్వంలోని పార్టీలు



తీరా అధికారంలోకి వచ్చాక రైతులపై చూపించే చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సాగుకు పెద్దపీట వేస్తామని ప్రగల్భాలు పలికి తీరా అధికారంలోకి వచ్చాక రైతులను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియాను, డిఏపి, కాంప్లెక్స్ ఎరువులను వెంటనే సొసైటీల ద్వారా కానీ, ఆర్.బికేల ద్వారా కానీ సరఫరా చేయాలని, రాష్ట్ర రైతాంగాన్ని తక్షణం ఆదుకోవాలి గౌస్ డిమాండ్ చేశారు.

## చీరాలలో ర్యాప్ ముఠా అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి** తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి రూ.14 లక్షల నగదు, ఒక కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులందరూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారని తెలిపారు. ఈ విషయం పై ఈపురిపాలెం పోలీస్ స్టేషన్ చీరాల డీఎస్పీ మొయిన్ వివరాలు మీడియాకు వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ముఠా కదలికలను గుర్తించి, వారిని ప్రకాశం జిల్లా దోర్నాల వద్ద పట్టుకున్నట్లు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన బంగారు వ్యాపారి నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నాగరాజు నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఈపురిపాలెం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దర్యాప్తు లోతుగా జరిపిన పోలీసులు చివరికి ర్యాప్ ముఠాను అరెస్టు చేయడంలో సఫలమయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ మోయిన్ మాట్లాడుతూ ఈ ముఠా ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ర్యాప్ కేసుల్లో పాలుపంచుకుని ఉండే అవకాశాలు ఉన్నాయని, వారి గత చరిత్రను కూడా విచారణ చేస్తున్నామని తెలిపారు. స్వాధీనం చేసిన నగదు, వాహనం,




సెల్‌ఫోన్లను సీజ్ చేసి మరింత సమాచారం కోసం నిందితులను గట్టిగా విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంలో జిల్లా ఎస్పీ తుషార్‌డూడి, డీఎస్పీ మొయిన్ దర్యాప్తులో భాగస్వాములైన సిఐ శేషగిరిరావును, ఎస్సై చంద్రశేఖర్, సిబ్బందిని ఆయన అభినందించారు.



## సైక్లింగ్ ఆరోగ్యానికి ఆయుధం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం 'సండే ఆన్ సైకలింగ్' కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్ని సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో వాహనాలపై ఎక్కువగా ఆధారపడటం వల్ల వ్యాయామం తగ్గిపోతోందని, దాని ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. రోజుకు కొంత సమయం సైక్లింగ్ చేస్తే, అది శారీరకంగా, మానసికంగా మనల్ని బలంగా ఉంచడమే కాకుండా, భవిష్యత్ తరాల కోసం మంచి వాతావరణాన్ని అందించడంలో కూడా సహకరిస్తుందని తెలిపారు. ప్రత్యేకించి పోలీస్ సిబ్బంది విధుల ఒత్తిడి వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, వ్యాయామం ద్వారా శక్తి, స్థైర్యం పెరిగి ప్రజలకు మరింత సమర్థంగా సేవలందించగలమన్నారు. ప్రతి ఒక్కరినీ ఫిట్ ఇండియా లక్ష్యాన్ని సాధించడంలో భాగస్వాములుగా మారి, ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు, ఆర్‌ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, సురేష్, ఆర్ ఎస్సైలు ప్రసాద్, రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం': కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## టిడిపి మండల అధ్యక్షుడు బొల్లాకు ఘన సన్మానం



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి పామూరు మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బొల్లా నరసింహారావును టిడిపి మండల నాయకుడు, ప్రముఖ బిల్డర్ మల్లెబోయిన బాల బ్రహ్మయ్య యాదవ్ ఆదివారం పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ డైరీ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, మెడలో పూలదండ వేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అన్నదాత పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

మార్కాపురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం రైతులపై అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వైసిపి రైతు పోరుబాట కార్యక్రమం ఈ నెల 9వ తేది మంగళవారం వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రతి నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ



అన్ని వర్గాల ప్రజలకు కులం మతం అనే భేదం లేకుండా వివిధ సంక్షేమ పథకాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అన్ని విధాలగా రైతన్నలను మోసం చేశారని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ఉచిత పంటల భీమాలను పునరుద్ధరిం చకపోవడం, కూటమి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు నిదర్శనం అని అన్నారు. యూరియాతో సహా రైతులకు అవసరమైన ఎరువులు వెంటనే పంపిణీ చేయాలని కోరుతూ చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోస పూరిత విధానానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ముస్లిం, మైనార్టీలతో పాటు వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అన్ని వర్గాల ప్రజలు రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సయ్యద్ గౌస్ మొహిద్దిన్ పిలుపునిచ్చారు.



## రైతులందరికీ యూరియా అందించేందుకు కృషి

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందవద్దని బాపట్ల జిల్లా కలెక్టర్ నేతృత్వంలో రైతులందరికీ యూరియా అందించేందుకు అధికార యంత్రాంగం కృషి చేస్తుందని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా అన్నారు. బాపట్ల పలు యూరియా దుకాణాలను ఆర్డీవో పరిశీలించారు. అనంతరం ఆర్టిఓ మాట్లాడుతూ రైతులందరికీ యూరియా అందుబాటులో ఉంచడం జరిగిందని రైతులందరికీ యూరియా అందిస్తామని చెప్పారు. యూరియాల కోసం వచ్చి వేచి ఉండే రైతులకు ఇబ్బంది కలగకుండా షామియానాలు, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఎరువులు వాడాలని ఈ సందర్భంగా ఆర్డీవో రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నేడు నగరంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం



నగరం, మేజర్‌న్యూస్: నగరం 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి నగరం ఫీడర్ ఆర్‌డీఎస్ఎస్ స్కీంలో 33కెవి కొత్త లైన్ చెరుకుపల్లి మండలం, కావూరు నుంచి ఏర్పాటు చేస్తున్నందున రేపు అనగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలిపారు. నగరం గ్రామ పంచాయితీతోపాటు శివారు గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు.



## నూతన విద్యుత్తు ఎఇగా రమేష్ బాధ్యతలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల విద్యుత్ ఎఇగా యల్.రమేష్ భాద్యతలు చేపట్టారు. పర్చూరు నుండి పదోన్నతిపై సీఎస్ పురం మండల విద్యుత్ ఎఇగా రమేష్ కనిగిరి ఇఇ ఉమాకాంత్, డిఇ కృష్ణారెడ్డి సమక్షంలో ఇంచార్జి ఎఇ రసూల్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని విద్యుత్ సిబ్బంది నూతన ఎఇ రమేష్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఎఇ రమేష్ మాట్లాడుతూ మండలంలో రైతులు, ప్రజల విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించడానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## మాజీ సైనికులకు అండగా ఉంటా

బాపట్ల, మేజర్‌న్యూస్: మాజీ సైనికులకు అన్నీ విధాలుగా అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. రాయలసీమకు చెందిన వివిధ జిల్లాల మాజీ సైనికులు విజయవాడకు చెందిన రెడ్ శాండిల్ వ్యాపారస్తుల చేతిలో పొలాలు కొని మోసపోయారని తెలుసుకొని బాధిత మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు బాసటగా నిలిచారు. విజయవాడలోని బెంజ్ సర్కిల్ సెంటర్లో గల వ్యాపారస్తుల కార్యాలయంలో చర్చలు జరిపి మోసగించిన వ్యాపారస్తులు నిలదీసి మాజీ సైనికులకు వీర నారీమణులకు అన్యాయం జరిగితే వూరుకునే ప్రసక్తే లేదని ఆయన వారిని హెచ్చరించారు.

## మహిళపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని కే.పల్లిపాలెం గ్రామానికి చెందిన నాయుడు పావని అనే మహిళపై వ్యక్తి దాడి చేసిన సంఘటన ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే పోలీసులు తెలిపిన సమాచారం మేరకు పావని అనే మహిళ ఉదయం 6 గంటలకు బహిర్ భూమికి వెళ్లిన సమయంలో చీరాల గ్రామానికి చెందిన అన్నపురెడ్డి శ్రీరాములు అనే యువకుడు మహిళపై దాడి చేయడం జరిగిందనీ, ఆమె చున్ని నీ గొంతుకు బిగించడంతో స్పృహ తప్పి పడిపోవడం జరిగింది. ఆ సంఘటనను బీచ్ వద్ద ఉన్న వినాయక నిమజ్జనానికి వచ్చిన భక్తులు గమనించి అతనిని పట్టుకొని స్థానికులకు అప్పజెప్పడం జరిగింది. ఈ సంఘటనపై ఎస్ఐ వి.సుధాకర్ విచారణ చేపట్టినట్టు తెలిపారు.



## డివైఎఫ్ఐ దర్శి మండల కమిటీ ఎన్నిక

దర్శి, మేజర్‌న్యూస్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ దర్శి మండల మహాసభ ఆదివారం సుందరయ్య భవన్లో ఆర్ జెస్సీ పాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాజీ డివైఎఫ్ఐ నాయకులు సందు వెంకటేశ్వరరావు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్యలు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం విచ్చలవిడిగా పెరిగిపోతావుందని ప్రభుత్వాలు నిరుద్యోగనే పట్టించుకోవడంలేదని రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి రాష్ట్ర, కేంద్ర శాఖలలో ఖాళీగా ఉన్న ఎనిమిది లక్షల ఉద్యోగాలనీ భర్తీ చేయాలని కోరారు. డివైఎఫ్ఐ దర్శి మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా షేక్ పీరాసాహెబ్, కార్యదర్శిగా ఆర్‌జెసి పాల్, ఉపాధ్యక్షులుగా బిజ్జం శ్రీనివాసులు రెడ్డి, కే.కళ్యాణ్, పి.లోకేష్, సహాయ కార్యదర్శులుగా కంట వెంకట్రావు, బి.రామాంజి నాయక్, టి.రాకేష్. రోషన్, డి.గోపి, కమిటీ సభ్యులుగా ఎల్.శ్రీనివాసులు రెడ్డి, షేక్ సుభానిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## యూరియా వాడకంపై రైతులకు అవగాహన



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలోని దోనేపూడి రైతు సేవ కేంద్రం నందు యూరియా వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా మండల తాసిల్దార్ బి .వెంకటేశ్వరావు, మండల వ్యవసాయ అధికారి వి. నరేంద్రబాబు,ఇంచార్జ్ మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి.సుబ్బారావు మరియు కొల్లూరు ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి వి నరేంద్రబాబు మాట్లాడుతూ వరి పంట నందు ఎరువులు యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు రైతులకు అవసరమైన మేర యూరియా కొనుగోలు చేయాలని తెలి పారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. సుబ్బారావు మాట్లాడుతూ ఎరువులు పంపిణీ విధానంలో ఎరువుల మరియు రైతు సేవ కేంద్రంల నందు గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తాం అని తెలియజేశారు. సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు ఎవరైనా అక్రమంగా యూరియాను నిల్వ ఉంచి న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపి నారు.మండల తాసిల్దార్ బి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ కొల్లూరు మండలంలో రైతుల అవసరాల మేర ఎరువులు అందుబా టులో ఉంచామని ఏ రైతు ఆందోళన చెంద వద్దని తెలిపారు యూరియాను రైతు సేవ కేంద్ర ముల ద్వారా రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ మరియు పోలీసు వారి సమక్షంలో పంపిణీ చేస్తామని తెలియపరిచారు.ఈ కార్యక్రమానికి రెవిన్యూ శాఖ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీసు వారు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ చేసిన వ్యవసాయ అధికారులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అడవులదీవి మరియు గురునాథ్ నగర్ గ్రామాలలో రైతు సేవ కేంద్రాల ద్వారా ఆదివారం రైతులకు టిడిపి నాయకుల సమక్షంలో యూరియా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ విజయ రాజు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఈ మేరకు మండలంలో యూరియా కొరత లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈనెల 7 వ తేదీ నుండి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా సమృద్ధిగా ఉంది రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించిన అడవులదీవి ఎస్సై బత్తుల బాబురావు ఈ మేరకు సోమవారం నిజాంపట్నం, కూచినపూడి, బావోజి పాలెం గ్రామ రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేయనున్నట్లు ఏఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ సొంటి రేణుక శ్రీనివాసరావు, కూచిపూడి మోహన్ రావు, మోర్ల రాంప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# రైతులు సాగుభూమి సామర్థ్యం మేర యూరియా వాడాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రైతులు సాగుభూమి సామర్థ్యం మేర యూరియా వాడాలని మండల వ్యవసాయాధికారి సుమంత్ కుమార్ అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాల మేరకు యూరియా గురించి రైతులలో ఉండే అపోహలు తీసివేయడానికి ,యూరియా పంపిణీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ షాకిర్ పాషా మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని, రేపటి నుండి పూర్తి స్థాయిలో అన్ని రైతు సేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉంటుందనే విషయాన్ని రైతులకు వివిధ మాధ్యమాల ద్వారా, గుడిలలో మరియు మైక్ సెట్ల ద్వారా తెలియచేయాలన్నారు. గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. యూరియా కొరకు వచ్చిన రైతులకు రైతు సేవా కేంద్రాల వద్ద మంచి నీటి సదుపాయాలు ,షామియానాలు వేయించాలని ఆదేశించారు. అవసరమైన రైతులందరికీ సకాలంలో ఎరువులు అందే విధంగా చూడాలని, పంపిణీ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారి సహకారంతో ఎరువుల పంపిణీ చేయాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడానికి మండల స్థాయి సిబ్బందితో పాటు గ్రామ స్థాయి సిబ్బంది కూడా పూనుకోవాలని తెలిపారు. అధిక రేట్లకు యూరియా అమ్మినా లేదా యూరియా దాచి కృత్రిమ కొరత సృష్టిస్తున్న వారిపై పిర్యాదు చేయడానికి 8247040131 అనే నెంబర్ కు కాల్ చేసి పిర్యాదులు ఇవ్వచనే విషయాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, వి ఆర్ ఓ,వి ఆర్ ఏ లు, పంచాయతీ కార్యదర్శిలు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com







# ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ముత్తుముల సన్మానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విరా సుబ్బరత్నం కళ్యాణ మండపం నందు మండల స్థాయిలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మఇచ్చిన తల్లిదండ్రులకు ఋణపడి ఉన్నాము. ఆ జన్మసార్ధకతకు దారి చూపిన గురువులకు మరింత ఋణపడి ఉన్నామని తెలియజేశారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం మెగా డిఎస్సీ ద్వారా 16450 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తుందని, రాష్ట్రంలో పని చేస్తున్న ఉపాధ్యాయులలో దాదాపు 75శాతం ఉపాధ్యాయులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని తెలియజేశారు. విద్య పట్ల మరియు విద్యా అభివృద్ధి పట్ల మన ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ద్వారా సన్నబియ్యంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, సర్వేపల్లి రాధాక్రిష్ణవిద్యార్థి మిత్ర ద్వారా ఉచిత యూనిఫాం, బూట్లు, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. తదుపరి మండల విద్యాశాఖ తరుపున శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డిని దుశ్శాలవ, గజమాల, మెమోంటోతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మున్సిపల్ కమీషనర్ రమణ బాబు, మండల విద్యాశాఖాధికారులు నాగభూషణ్ రెడ్డి, అశ్వనీకుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు రాఘవ రెడ్డి, బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి, వివిధ పాఠశాల ఉన్నత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ నాయకులు టి.కె. యస్ ప్రసాద్, వివిధ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

# డాక్టర్ చాపల వంశీకృష్ణ ఉచిత వైద్యసేవలు అభినందనీయం



## క్విస్ విద్యాసంస్థల ఛైర్మన్ నిడమనూరు నాగేశ్వరరావు

## గాంధీపార్కులో శ్రీరామ్ హాస్పటిల్ వైద్య శిబిరానికి విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటిల్ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అభినందనీయమని క్విస్ విద్యా సంస్థల అధినేత నిడమానూరు నాగేశ్వరరావు కొనియాడారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నగరంలోని ఎన్టీఆర్ పార్క్ ఆవరణలో ఆదివారం ఉదయం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని నిడమనూరు నాగేశ్వరరావు సందర్శించారు. డాక్టర్ చాపల వంశీకృష్ణ అందిస్తున్న ఉచిత వైద్య సేవలను అభినందించారు. ప్రతి నెల మొదటి ఆదివారం వాకర్ ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈరోజు చెన్నకేశవ స్వామి లేఅవుట్, ఎన్టీఆర్ పార్క్ ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా ఈ రోజు జరిగిన ఈ వైద్య శిబిరంలో సుమారు 287 మందికి ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, ఎముకల పట్టుత్వ పరీక్ష, పల్సాక్షి మీటర్ పరీక్షలు, పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా నిర్వహించారు. ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణచే మోకాళ్ళ నొప్పులు ఉన్నవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసిన వ్యాయామాల గురించి వైద్య సలహాలు, సూచనలు అందజేశారు. చిన్న పిల్లలల్లో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న కారణంగా సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఉచిత ఓపి, పరీక్షల మీద రాయితీతో డాక్టర్ నరహరి వెంకట సుస్మిత ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు. ప్రకాశం జిల్లా ప్రజలు ఈ వైద్యసేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ఎన్టీఆర్ పార్క్ అధ్యక్షులు కుర్రా భాస్కరరావుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ కొప్పోలు సామిత్ర పల్లవ్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపేట ఉత్సవాల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య దంపతులు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: కొత్తపేటలోని శ్రీ గణపతి నవరాత్రోత్సవ 37వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య దంపతులు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గణపతి కరుణా కటాక్షాలతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషం గా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలు, నిమ్మజ్జన కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో, శాంతి యుతంగా, జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల జనసేన తెలుగుదేశం, బిజెపి నియోజకవర్గ నాయకులు, ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా అటవీ శాఖ పోస్టుల స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలు

### పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డిఆర్వో ఓబులేసు



ఒంగోలు, మేజర్‌న్యూస్: అటవీ శాఖలోని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఆదివారం నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు తెలిపారు. ఈ పరీక్షలు జరిగిన ఒంగోలు నగరము, దాని శివారు ప్రాంతాల్లోని 10 కాలేజీలను ఆయన సందర్శించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసిన 7052 మందిలో 5642 మంది హాజరయ్యారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసిన 1153 మందిలో 901 మంది పరీక్ష రాశారు. ఆఫ్ లైన్ పద్ధతిలో ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలూ ఈ పరీక్షలు జరిగాయి. పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న సమయంలో డీఆర్వోతో పాటు ఒంగోలు అర్బన్ తహసిల్దార్ పి. మధుసూదన రావు, ఇతర అధికారులు ఉన్నారు.

## కరేడు రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోం : రాయపాటి జగదీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఎన్జీవో భవన్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగధీష్ అధ్యక్షతన పలు కీలకమైన తీర్మానాలను సభ్యులు ఆమోదించారు. కరేడులో ఇండో సోలో ప్రాజెక్ట్ ఏర్పాటు చేయటానికి పూర్తిగా వ్యతిరేకిస్తూ, రైతులకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. దొనకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి, 36 వేల ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది అభివృద్ధి చేయాలి ప్రజా సంఘాలతో కర్రేడు ముద్దు వీడియో సోలో వద్దు ప్రజా సంఘాలతో ఒంగోలులో భారీ ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, దక్షిణ భారతదేశంలో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి, తీర్మానం 77 జిఓ రద్దు చేసి జరిగే విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లు వెంటనే రిలీజ్ చేయాలి, ఉద్యోగ ఉపాధి కల్పించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన జేఏసీ ఉపాధ్యక్షులు రాజీవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్, విద్యార్థి జేఏసీ జాన్సన్, సూర్య కృష్ణ, అశోక్, వినోద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది: ఎంఈఓ





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రతి దోర్నాల్లోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆర్డిటి ఆటోరియం లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉపాధ్యాయ దినోత్సవం 2025 సందర్భంగా నిర్వహించిన గురు పూజోత్సవం కార్యక్రమం ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మా తెలుగుతల్లికి మల్లెపూదండ ప్రార్ధన గీతంతో తంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గూడూరి సువర్ణ, ఎస్.జి.టి.ఆర్.సి కోట క్లస్టర్ కూచిపూడి వెంకయ్య, ఎస్.జి.టి దోర్నాల క్లస్టర్ దాసరి సుధాకర్, ఎస్.జి.టీ.ఐ ఆర్ కె.వి.నారాయణమ్మ, ఎస్.జి.టి. పివిపురం క్లస్టర్, బడ్లమూడి ఎస్జి ఏపీ మోడల్ స్కూల్, షేక్ మహమ్మద్ హనీఫ్, సిఆర్ఎం టి.కస్టర్, ఆరుమంది, ఉపాధ్యాయులను సత్కరిం చారు. ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థు లకు విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అనిర్వచనీయమైన పాత్రను ఉపాధ్యాయులు పోషిస్తున్నారన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదనీ, సమాజంలో భగవంతుడు తర్వాత పూజింపబడే వారు ఒక ఉపాధ్యాయులేనని ఆయన పేర్కొన్నారు. తన బాల్యం నుంచి ఈ స్థాయికి వచ్చేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ కృతజ్ఞతగా ఉంటానన్నారు. రామచంద్ర కోట కస్టర్డ్ చైర్మన్ మొహంతా నాయక్ మాట్లాడుతూ తేదీ అంటేనే ఒక పండుగని, ఆరోజు మనలో విజ్ఞాన జ్యోతులు వెలిగించిన ఉపాధ్యాయులు గుర్తు కొస్తారని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ నీతినిజాయితీ, మానవత్వం సృజనాత్మకత, ఆలోచన శక్తి, నైతిక విలువలు అందిస్తు బాల బాలికలను బావి భారత పౌరులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారన్నారు. మరెందరో ఉపాధ్యాయులు ఏవన్ వినియోగం, వివిధ వినూత్న పద్ధతుల్లో బోధన చేస్తూ విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కమ్యూనిస్టు ఉద్యమ రథసారథి సీతారాం ఏచూరి

– సిపిఎం ఒంగోలు నగర కమిటీ నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జీవితం మొత్తం కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసిన సీతారాం ఏచూరి చిరస్మరణీయుడని సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. ఆదివారం నాడు నగరంలోని గాంధీనగర్ భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రంలో పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలోభారత కమ్యూనిస్టు పార్టీ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చీకటి శ్రీనివాసరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయన విద్యార్థి దశ నుంచే ఏచూరి తన జీవితం మొత్తం ప్రజల కోసం అంకితం చేశారని తెలిపారు. సుదీర్ఘకాలం సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడిగానూ, జాతీయ ప్రధాన కార్యదర్శిగానూ భారత కమ్యూనిస్టు ఉద్యమానికి, అంతర్జాతీయ వామపక్ష ఉద్యమానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు బి.వి రావు, సీనియర్ నాయకులు ఎం.డి. యాసిన్, స్థానిక నాయకులు షేక్ పీర్ సాహెబ్, సురేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలోని కే. పల్లిపాలెం గ్రామానికి చెందిన నాయుడు పావని అనే మహిళపై వ్యక్తి దాడి చేసిన సంఘటన ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే పోలీసులు తెలిపిన సమాచారం మేరకు పావని అనే మహిళ ఉదయం 6 గంటలకు బహిర్ భూమికి వెళ్లిన సమయంలో చీరాల గ్రామానికి చెందిన అన్నపురెడ్డి శ్రీరాములు అనే యువకుడు మహిళపై దాడి చేయడం జరిగిందనీ, ఆమె చున్నిని గొంతుకు బిగించడంతో స్పృహ తప్పి పడిపోవడం జరిగింది. ఆ సంఘటనను బీచ్ వద్ద ఉన్న వినాయక నిమజ్జనానికి వచ్చిన భక్తులు గమనించి అతన్ని పట్టుకొని స్థానికులకు అప్పజెప్పడం జరిగింది. ఈ సంఘటనపై ఎస్ఐవి సుధాకర్ విచారణ చేపట్టినట్టు తెలిపారు.

## సైక్లింగ్ ఆరోగ్యానికి ఆయుధం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం 'సండే ఆన్ సైకలింగ్' కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్ని సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో వాహనాలపై ఎక్కువగా ఆధారపడటం వల్ల వ్యాయామం తగ్గిపోతోందని, దాని ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. రోజుకు కొంత సమయం సైక్లింగ్ చేస్తే, అది శారీరకంగా, మానసికంగా మనల్ని బలంగా ఉంచడమే కాకుండా, భవిష్యత్ తరాల కోసం మంచి వాతావరణాన్ని అందించడంలో కూడా సహకరిస్తుందని తెలిపారు. ప్రత్యేకించి పోలీస్ సిబ్బంది విధుల ఒత్తిడి వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, వ్యాయామం ద్వారా శక్తి, స్థైర్యం పెరిగి ప్రజలకు మరింత సమర్థంగా సేవలందించగలమన్నారు. ప్రతి ఒక్కరినీ ఫిట్ ఇండియా లక్ష్యాన్ని సాధించడంలో భాగస్వాములుగా మారి, ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, సురేష్, ఆర్ ఎస్సైలు ప్రసాద్, రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేపట్టాలి

### మండల సిఐటియూ 6వ మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు చేయాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పేర్కొన్నారు. సిఐటియు మండల 6వ మహాసభలు స్థానిక దాచురి రామిరెడ్డి భవనంలో నిర్వహించారు. తొలుత జెండా ఆవిష్కరణను సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు ఆవిష్కరించారు. ప్రారంభ ఉపన్యాసం జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పచ్చి కార్మిక వ్యతిరేక విధానాల అమలు చేస్తూ పెట్టుబడిదారుల దోపిడీకి అండగా ఉన్నాయని,29 కార్మిక చట్టాలు మార్చి 4 లేబర్ కోడ్స్ మార్చింది. అసంఘటిత కార్మికులు కనీస వేతనాలు లేవు బోనస్ అమలు కావడం లేదు, స్కీం వర్కర్లకు జీతాలు పెంచడం లేదని బిల్డింగు,మైనింగ్, ముఠా కార్మికుల సంక్షేమ కోసం బోర్డులను నిర్వహించడం లేదని కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలు కారు చౌకగా అమ్మేస్తున్నారని, పరిశ్రమంలో ఎటువంటి తనిఖీలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలలో కార్మికులు ప్రాణాలు గాలిలో ఎగిరిపోతున్నాయని, ప్రభుత్వ విధానాలు వలన నిత్యావసర వస్తువులు ధరలు తీవ్రంగా పెరిగి పోతుంది. దీనికి అనుగుణంగా జీతాలు పెరగడం లేదని అసమానతలు తారస్థాయికి పెరిగాయని ప్రజల్లో వస్తున్న అసంతృప్తిని పక్కదారి మళ్లించడానికి మోడీ ప్రభుత్వం హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల్లో చీలికలు తెచ్చి పాలన సాగిస్తుందని ఉన్న రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలతో చేయాల్సిన అవసరం ముందుకు వచ్చిందని ఈ మహాసభ సందర్భంగా యావత్తు కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాల్సిన ఉందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు పల్లాపల్లి ఆంజనేయులు శీలం ఆదినారాయణ, బొడ్డు ఓబులేసు ఇట్టా నాగయ్య తాళ్లూరి శ్రీను, నుగ్గు శ్రీను,కే కోటేశ్వరరావు, విజయ, కనకరాజు, శంకరు,పద్మశ్రీ వివిధ రంగాల నాయకులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయుడు యాకోబుకు ఘన సన్మానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జంద్రాజూపల్లి యాకోబు ను చీమకుర్తి లో ఘనంగా సన్మానించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంతనూతలపాడు నియోజకవర్గం ఇంచార్జి పాటిబండ్ల జక్కరయ్య మాదిగ అధ్యక్షత వహించినా ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిలు ఎంఈఎఫ్ జాతీయ నాయకులు బొంతా యేసు దాసు మాదిగ, అణగారిన కులాల ఐక్య వేదిక వ్యవస్థాపకులు పేరం శ్రీనివాసరావు, మాదిగ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కేబోవిన కోటేశ్వరరావు పాల్గొన్నారు. యాకోబు గారు ఉపాధ్యాయుడు గా చేసిన సేవలు కొనియాడారు పలువురు వక్తలు మాట్లాడుతూ ఎంతో నిజవితిగా నిబద్ధత తో అనుభవం తో సేవలు అందించినందు కు దక్కిన గౌరవం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ, జడ విజయ్, తప్పేట బాబురావు, సి. హెచ్.యలమందబాబు,పి.వంశీ, ఆర్.జాన్ సుధాకర్, పి.దేవదాస్, బుట్టి సాల్మన్, బి.యహెూషువ, జి.నాగభూషణం, కె ఆశీర్వాదం, కె.రాజు బాబు, ఆర్.నరేష్, ఆలూరి చిరంజీవి, ఏ.విజయ బాబు, బి.కొండయ్య,ఎం.అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ కోర్స్ శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఏండ్లూరు డొంక వద్ద గల జిల్లా మహిళా కేంద్రంలో జరిగే ఉచిత కంప్యూటర్ కోర్స్ శిక్షణ తరగతులకు మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జే. రవితేజ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పూర్తయిన మహిళలకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని 15 నుండి 45 సంవత్సరాల లోపు గల మహిళలు దీనిని సద్వినియోగపర్చుకోవాలని జిల్లా అధికారి రవితేజ యాదవ్ వెల్లడించారు. మరిన్ని వివరాల కొరకు 9963005209 మొబైల్ నెంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం: సిఐటియు లక్ష్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కార్మికులు ఐకమత్యంతో సమస్యల పరిష్కారానికి సిఐటియు పోరాటం చేస్తున్నట్లు పలువురు నాయకులు అన్నారు. ఆదివారం సిఎస్ పురంలో సిఐటియు మండల మహాసభ మండల కార్యదర్శి సిహెచ్.రఫియా అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ముందుగా సిఐటియు జెండాను జిల్లానాయకులు జి.వి.కొండారెడ్డి, మండల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమ దోపిడీపై కార్మికులు పోరాటం చేయాలని అదేవిధంగా సిఐటియు కృషితో ఆశవర్కర్లు, కుకింగ్ ఏజన్సీలు, పాఠశాల స్వీపర్లు, వెలుగు యానిమేటర్ల సమస్యలు పరిష్కారమై వేతనాలు పెంచినట్లు కార్మికులకు చట్టబద్ధమైన వసతులు కల్పించి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషిచేయాలని కార్మిక ప్రజాసమస్యల పరిష్కారం సిఐటియు లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.వి.కొండారెడ్డి, ఊసా వెంకటేశ్వర్లు, రాయల్ల మాలకొండయ్య, యస్.తిరుపతిరెడ్డి, ఊసా రాజ్యలక్ష్మి, సిహెచ్.రఫియా, పెద్దక్క, అనురాధ, నాగూర్, రామలింగయ్య, తిరుమలమ్మ, నారాయణమ్మ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ దుప్పట్లు పంపిణి



మార్టూరు, మేజర్‌న్యూస్:గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవం సందర్భంగా మార్టూరు గ్రామం గవర్నమెంట్ కాలేజ్ వద్ద 11 ఫ్యామిలీ మెంబెర్స్ టెంపరరీ గుడిసెలు వేసుకొని ఉంటున్న వారిని గుర్తించి వారికి ఒక కుటుంబానికి రెండెసి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి మాజీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు తాళ్లూరి సాంబశివరావు కొంర్రపాటి కాజారావు, చెన్నుపాటి బసవరాములు, జాష్టి సాంబశివరావు, రొటేరియన్స్ కన్నెగంటి శ్రీనివాసరావు, చల్లగుండ్ల శ్రీనివాసరావు, చింతల సుబ్బారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మూసి వాగులో పడి వ్యక్తి మృతి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటి పాడు గ్రామ సమీపంలో ఉన్న మూసి వాగులో పడి కోయ వెంకటేశ్వర్లు మృతి చెందినట్లు అతని సోదరుడు కోయ వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై బి మహేంద్ర తెలిపారు పోలీసులు తెలిపిన వివరాల మేరకు పాలేటిపాడు గ్రామం పీఎంవి కంద్రిగ గ్రామానికి చెందిన కోయ వెంకటేశ్వర్లు గత 40 సంవత్సరాలుగా బెంగళూరులో ఉంటున్నట్టు అతనికి ముగ్గురు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు అయితే గత రెండు సంవత్సరాల క్రితం మూడు నెలల ఎవరిలో అతని ఇద్దరు కుమారులు చనిపోగా అప్పటి నుంచి పీఎంబి కంటికల్లో ఉంటున్నట్టు అతని భార్య పిల్లలు బెంగళూరులో ఉంటున్నట్టు ఈ క్రమంలో ఈనెల 5వ తేదీ నుంచి మృతుడు మద్యం తాగి ఉండి తన ఇంటి పందిరికి కర్రల కోసం మూసి వాగు అవతలి వైపు కలల కోసం వెళ్తున్నట్టు చెప్పి వెళ్లినట్టు తెలుసుకున్న మృతిని సోదరుడు మూసి వాగు పరిసర ప్రాంతాలు వెతుకుతుండగా ఆదివారం ఉదయం సుమారు 6:30 గంటల సమయం నా మిత్రుడు వాసి వాగుల పడి చనిపోయినట్టు మృతుడు తమ్ముడు కోయ వెంకట్రావు గ్రామస్తులకు విషయాన్ని తెలియపరిచినట్టు పోలీసులు తెలిపారు. వంటిపై ఉన్న ఆనవాళ్లు గుర్తించి చనిపోయిన వ్యక్తి కోయ వెంకటేష్ గుర్తించి నిర్ధారించినట్టు మూతిని భార్య బెంగుళూరు నుండి రావటం ఆలస్యంగా అవుతుందని వారి సలహాలు మేరకు ముత్తుడి సోదరుడు కోయ వెంకట్రావు విషయం గురించి తగు చర్య నిమిత్తం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు ఎస్సై బి.మహేంద్ర తెలిపారు.

సూర్య www.suryaa.com



## ప్రసన్నాంజనేయునికి లక్ష తమలపాకుల పూజ



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ క్షేత్రములో కొలువై ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి వారికి శతభిష నక్షత్రం ఆదివారం భాద్రపదమాసం పూర్ణిమ సందర్భంగా లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం గోపూజ బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం జరిగింది. అలంకరణ తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ చేశారు. వినాయక స్వామి సుబ్రహ్మణ్య స్వామి వారికి నారికేళఫల సమర్పణ తదనంతరం 5 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు లక్ష తమలపాకుల పూజ కార్యక్రమము నిర్వహించారు. ప్రసన్నాంజనేయస్వామి వారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా గుంటూరు వాస్తవ్యులు న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ యజమానులు పొనకాల శ్రీనివాసరావు యశోద దంపతులు పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితుల అర్చకులు ఉభయదాతలను, భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



## బదిలీ కార్మికులను పనిలో చేర్చుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ జనరల్ బాడీ సమావేశం కొత్తపేట లోని సీఐటీయూ ఆఫీస్ నందు ఆదివారం చియ్యాద్రి ఆనంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు పీసీ కేశవరావు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న అదనపు సిబ్బందిని కరోనా కార్మికులను పనిలో నుండి ఆపవద్దని వారి అందరిని ఆపకాస్‌లో చేర్చాలని వారికీ కూడా కనీసం వేతనం రూ.21వేలు ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, 36 నెంబర్ జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని ప్రమాదంలో చనిపోయిన, వికలాంగుడు అయినా ఎక్సగ్రేసియా 20లక్షలు ఇవ్వాలని, బట్టలు ఇవ్వాలని, పారిశుధ్య కార్మికులకు రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పై సమస్యలు కోసం రాబోవు కాలంలో కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా సిఎచ్ ప్రసాద్ ,కార్యదర్శిగా సిఎచ్ ఆనంద్, ఉపాధ్యక్షలుగా జె.చార్లెస్, సహాయ కార్యదర్శిగా రమణమ్మ, ట్రెజరర్‌గా లక్ష్మయ్య, కమిటీ సభ్యులుగా మార్క్, ఓబయ్య, రోజమ్మ, గరటయ్య, ప్రభుదాసు, ఎలీషా, బాలస్వామి, ఈశ్వరమ్మ, ప్రసంగి, బాలయ్య, సుబ్రహ్మణ్యంలను ఎన్నుకున్నారు.

## ఐలవరంలో 500 మందికి వైద్య పరీక్షలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి సౌజన్యంతో స్థానిక బద్రావతి సమేత భావ ఆ రునారుషి కళ్యాణ మండపంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ పిన్నమనేని వైద్యశాల నుండి జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్,ఆర్థోపెడిక్, ఫిజియోథెరపీ,జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన వైద్యులు పలువురు పాల్గొన్నారు.వైద్య శిబిరానికి వచ్చిన పలువురికి వైద్య చికిత్సలు నిర్వహించి మందులను ఉచితంగా అందించారు.అంతేకాక ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాల సహకారంతో దృష్టిలోపం ఉన్న 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా కళ్ళజోలను అందించారు.వైద్య శిబిరంలో శ్రీనివాస్ , సమీరా పరహన్,వంశి పావని కొమ్మారెడ్డి రాజా రామ్మోహన్ రావు తదితరులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి కంటి శుక్లాలు ఉన్నవారికి ఆపరేషన్కు సిఫార్ చేయడం జరిగింది. మండల పరిధిలోని ప్రజలతో పాటు చెరుకు పల్లి మండలంలోని కంటే కంటి వైద్య పరీక్షలు కొరకు పలువురు పాల్గొని వైద్య శిబిరం యొక్క సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సెక్రటరీ ఎస్ రంజని, వైస్ చైర్ పర్సన్ బిసుజాత,కోఆర్డినేటర్ కె లీలా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కోవిలంపాడులో టిడిపి నాయకులకు ఘనసన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మాజీ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తులవెంకటాద్రి,మండల టిడిపి సీనియర్ నాయకులకు కోవిలంపాడు పంచాయతీ టిడిపి అధ్వర్యంలో ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా ముందుగా మండలంలో టిడిపి అభివృద్ధికి విశేషంగా కృషిచేసిన మండల టిడిపి మాజీఅధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్యకు అదేవిధంగా నూతనంగా మండల టిడిపి అధ్యక్షుడుగా భాధ్యతలు చేపట్టిన బొబ్బూరి రమేష్, సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తులవెంకటాద్రి, మండల సీనియర్ నాయకులకు ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో మండలంలో తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఐకమత్యంతో సమన్వయంగా పనిచేసి మండలంలో టిడిపిని మరింత బలోపేతం చేయడానికి కృషిచేయాలని వెంగయ్య, పలువురు నాయకులు అన్నారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ మండల టిడిపి కార్యాలయంలో అందుబాటులో ఉండి కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అదేవిధంగా మండల టిడిపి మాజీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ఇతర సీనియర్ నాయకుల సలహాలు సూచనలతో మండలంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని గ్రామస్థాయిలో టిడిపి శ్రేణులు కలిసికట్టుగా విభేదాలు లేకుండా ఉండి పార్టీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా టిడిపి కార్యక్రమాల నిర్వాహణలో ఆదర్శంగా నిలుస్తున్న కోవిలంపాడు పంచాయతీ నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య, బొబ్బూరి రమేష్, యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, చెరుకుపల్లె వెంకటరెడ్డి, బత్తుల వెంకటాద్రి, దాసరి మల్లికార్జున, కె.వెంకట కొండయ్య, మహబూబ్ బాషా, షేక్ అబ్దుల్లా, షేక్ నాయబ్ రసూల్, అమడసాని బాలకేశవరెడ్డి, నన్నసాని యయ్యాద్రి, డి.మోహనరెడ్డి, సయ్యద్ దౌలత్ బాషా, షేక్ రజ్జాబ్, డాక్టర్ అక్బర్, తవ్వా తిరపతయ్య, రుసుం ఖాజావలి, ఆర్.వి,సయ్యద్ జిలాని, కాలువ నరసయ్య, డోలా శేషు, పి.గురుకృష్ణ, పి.గురవయ్య, రుసుం అహ్మద్, నాగరాజు, షేక్ ఖలీల్, సుబ్బయ్య, తిరపతయ్య, స్థానిక టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## న్యూస్ రిపోర్టర్లను సత్కరించిన వాసవి క్లబ్ సభ్యులు




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వాసవి క్లబ్ వారోత్సవాలలో భాగంగా ఆరవ రోజు మండల కేంద్రమైన భట్టిప్రోలు వాసవి క్లబ్ అధ్యక్షులు బూర్లె చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జర్నలిస్టు డే ను ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులైన కుంచె వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి వేణుగోపాల్ రావు,యన్నం సురేష్,కనపర్తి రవి విక్టర్ వర ప్ర సాద్,బట్టు సురేష్,వి రాజు లను క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి,స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తూనుగుంట్ల శ్రీధర్, చెన్న వెంకట ఉమామహేశ్వరరావులు మాట్లాడుతూ విలేకరులు ఉదయం నుండి సాయంత్రం వరకు సమాజ సేవ కొరకు మరియు ప్రజల ప్రభుత్వానికి వారధి లాగా పని చేస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను సమాజానికి తెలియజేస్తున్న విలేకరులు అభినందనీయులన్నారు. ఏటువంటి పారి తోషికాలు తీసుకొని విలేకరులను మానవతా దృక్పథంతో ప్రభుత్వం ఆదుకొని విలేకరులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమములో ఐపీసీ నంబూరు నాగభూషణ రావు,జోన్ చైర్మన్ బూర్లె సుబ్బారావు,బూర్లె విజయ్ కుమార్, మాటూరు రామకృష్ణ ఉమా శంకర్, తూనుగుంట్ల వెంకటేశ్వరగుప్త, బూర్లె రామప్రసాద్,మద్దుల రాజారాం,ఫాస్ట్ ప్రెసిడెంట్ మద్దుల మహా వెంకటేశ్వరరావు,మెంటా సాంబశివరావు, మానేపల్లి లక్ష్మీ నరసింహారావు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యతోనే సమస్యలు పరిష్కారం



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా ఆవలంభిస్తున్న విధానాలను తిప్పికొట్టాలంటే కార్మికులందరు ఐక్యతతోనే సమస్యలు పరిష్కారమవుతాయని సిఐటియు జిల్లా అద్యక్ష, కార్యదర్శులు కాలం సుబ్బారావు, బంకా సుబ్బారావులు తెలిపారు. ఆదివారం మండలంలోని ఉప్పుగుండూరులో సిఐటియు మండల మహసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ లకు అనుకూలంగా ఉండే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని విమర్శించారు ఆలేబర్ కోడ్ ల ద్వార కార్మికులు తమ సమస్యలపై ప్రశ్నించేతత్వం కోల్పోవడంతో పాటు యూనియన్ పెట్టుకోవడానికి కూడ అవకాశం లేకుండా పోతుందన్నారు. కార్మికులు గతణలో బ్రీటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి సాదించుకున్న 8 గంటల పనివిదాన్ని తిరిగి ఈ ప్రభుత్వాలు 12 గంటలు పనిచేసే విదంగా చట్టాలను సరిచేయడానికి పూనుకుందని విమర్శించారు. ఆ విధంగా కారర్మికులకు వ్యతిరేకంగా అవలంభిస్తున్న ప్రభుత్వ విదానాలకు కార్మికులు, రైతులు తిప్పికొట్టవచ్చని పిలపు నిచ్చారు. అనం తరం మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. కన్వీనరు, కోకన్వీనర్లుగా జి.బసవపున్నయ్య, నలతోటి రామారావులతో పాటు మరో ఎనిమిది మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా, మండల అధ్యక్షులు జె.జయంతి బాబు, టి.శ్రీకాంత్, మండలంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి, ఆరుగురు అరెస్ట్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పరిధిలో కొందరు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్ఐ జనార్దన్ తన పోలీసు సిబ్బందితో స్థావరంపై ఆదివారం దాడి చేసి అరుగురిని అదుపులోకి తీసుకొన్నారు. వారివద్ద రూ.2580లు నగదును స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసినట్లు తెలుపుతూ చట్టావ్యతిరేక కార్యక్రమా లు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ, ఇలాంటి వాటికీ యువత దూరంగా ఉండాలని సూచించారు.



## సీతారాం ఏచూరి ఆశయాల సాధనకు అంకితం మౌవుదాం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎర్రజెండా ముద్దుబిడ్డ ఏచూరి ఆశయాల సాధనకు అంకితం అవుదామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అన్నారు. జమ్మలమడక గ్రామంలో జరిగిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభకు సిపిఎం సీనియర్ నాయకులు బోడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఏచూరి ఎర్రజెండాను సమున్నతంగా నిలబెట్టడంలో అసాధారణమైన పాత్ర పోషించారని తెలిపారు. 20 ఏళ్ల వయసులో మార్క్సిస్టు పార్టీలో ప్రారంభమైన ఆయన జీవితం 50 ఏళ్ల పాటు కొనసాగిందని అన్నారు. సనాతన సాంప్రదాయాలున్నా కుటుంబంలో పుట్టినా, ఆ భావాలను చిన్న వయసులోనే వీడి శాస్త్రీయ భావాల వైపు పయనించాడని తెలిపారు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని వంట పట్టించుకున్న ఏచూరి ప్రపంచ రాజకీయాల పట్ల పెట్టుబడిదారీ వ్యవస్థ పతనం పట్ల స్పష్టమైన అవగాహనతో ఉండే వారిని తెలిపారు. దేశంలో మతోన్మాద శక్తులు పెరుగుతున్న స్థితిలో లౌకిక శక్తులను ఏకం చేసేందుకు ఏచూరి చేసిన కృషి చాలా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు మేకల హనుమంతురావు, పోట్లూరి సుబ్బారావు, తుపాకుల కృష్ణ, బాపట్ల లక్ష్మీనారాయణ, అంజయ్య, టి.చెంచయ్య, యం.పున్నారావు, పి.జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 10న సిఐటియు 5వ మహాసభ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల సీఐటీయూ 5వ మహాసభ ఈ నెల 10వ తేది గురువారం 2గంటలకు ముండ్లమూరులోని ఆర్టీసీ బస్టాండ్ నందు జరుగుతుందని సిఐటియు నాయకులు బోడపాటి హనుమంతరావు తెలిపారు. మండలంలోని అంగన్వాడీ ఆశ కార్యకర్తలు, మిడ్డే మీల్స్, వీఆర్ఏలు, గోపాలమిత్రలు, 104, 108 సిబ్బంది, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు పాల్గొని జయప్రదం చెయ్యాలని సీఐటీయూ కార్యదర్శి బోడపాటి హనుమంతరావు కోరారు. గత మహాసభ తరువాత జరిగిన కార్యక్రమాలను సమీక్షించుకొని రాబోయే రోజులలో చేయబోయే కర్తవ్యాలను రూపొందించుకొని నూతన కమిటీ ఎన్నిక చేసుకొనుటకు జరిగే ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా బోడపాటి హనుమంతరావు కోరారు.